# ధర్మం – అధర్మం (3)

(గతసంచిక తరువాయి)

– బేతనపల్లి బోస్, Fairlawn, NJ.

ఝాము నిద్దుర తరువాత మెలుకువ వస్తుంది రీటాకు. బిల్డింగ్‌లో ఎక్కడో దగ్గరనుండి రకరకాల శబ్దాలు వస్తూనే ఉంటాయి. భయంతో చెవులు రిక్కించుకొని వింటూనే చుట్టూ చూసి మరీ పడుకుంటుంది. ఎప్పటిలా మెలకువ వచ్చిన రీటాకు కిటికీ కార్నర్స్ నుండి కర్టెను ప్రక్కలనుండి సన్నగా ఎంతో కాంతివంతంగా కన్పించే లైటుచూసి తెలియని భయంతో అలాగే వుండిపోయింది కొంత సేపు. తరువాత మెల్లగా కర్టెను ప్రక్కకు తొలగించి బయటికి చూసింది.

అంతటి అపూర్వదృశ్యం ఎప్పుడూ చూడనట్లు ఆశ్చర్యంగా ఆకాశంవంక, భూమివంక పరిసరాలను మార్చిమార్చి చూస్తూవుండిపోయింది అచేతనంగా. వెండికొండ క్రిందికి దిగినట్లు–వేయి చందమామలు ఒక్కసారిగా ఉదయించినట్లు, నేలనుండి నింగి వరకూ వెన్నెల పరచుకొన్నట్లు తెల్లగా మెరుస్తూంది ప్రకృతి. స్నో ఝల్లుర్ఝుల్లుగా కురుస్తూఉంది. ఎటుచూసినా ఎక్కడచూసినా స్నో. ఇంటి కప్పులమీద, చెట్లమీద, కొమ్మలమీద, పార్కుచేసిన కార్లమీద, రోడ్లమీద శిల్పం చెక్కినట్లుగా అందమైన గోపురాల ఆకారాలల్లో పేరుకొనివుంది. గాలి లేకుండా నిశ్చలంగా స్నో పడుతూనేవుంది.

సినిమాల్లో స్నో చూసింది కాని ప్రత్యక్షంగా చూడడం ఇదే మొదటిసారి రీటాకు. భలేగావుంది అనుకుంటూ ఆ రమణీయ దృశ్యాన్ని చూస్తూవుండి పోయింది.

"చాలా సేపటినుండి చూస్తూనే ఉన్నావుగా, ఇక పడుకో. ఎప్పటికప్పుడు స్నో పడుతూనేవుంటుందిలే" అన్న శామ్ మాటలకు ఉలిక్కిపడ్డ రీటా తనను కాదన్నట్లు ప్రకృతి అందాన్ని ఆస్వాదించడంలో లీనమైపోయింది తన్మయంగా. రీటాకు కాలం స్తంభించింది.

ఉదయం శామ్ పనికి వెళ్ళేముందు "బయటకు వెళ్ళి స్నోలో తిరగొద్దు. కోల్డ్ చేస్తే ఒక పట్టాన తగ్గదు. జారిపడ్డావో అదో ప్రమాదం. ఈ రోజు నాకు ఫోన్ చెయ్యక్కర్లేదులే " అని వెళ్ళిపోయాడు.

అలవాటు ప్రకారం అద్దాల గోడ మీదనున్న కర్టెను తొలగించింది. బయటకు చూస్తున్నకొద్దీ స్నోలో నడవాలని, ఆడుకోవాలని కోర్కె ఎక్కువైపోయింది రీటాలో.

శామ్ అన్న మాటలుగాని చెప్పిన జాగ్రత్త గాని గుర్తులేవు. కాఫీ అయినా తాగకుండా గబగబా డ్రెస్ చేసుకొని బయటపడింది. బిల్డింగ్ బయటికి వచ్చి పరిసరాలను తేరిపార చూసింది. 6-7 అంగుళాల స్నో పడివుంది. పిండారబెట్టినట్లుగా, తెల్లమబ్బుల్ని క్రిందికి దింపినట్లుగా ఉంది. స్నో మీద సూర్యకిరణాలు పడి కళ్ళు మిరుమిట్లుగొల్పుతున్నాయి. ఎక్కడా నేల కనబడలేదు.

ఎత్తుగావున్న స్నోలో మొదటి అడుగువేసింది. మెత్తగా కాలు స్నోలో దిగినప్పుడు ఒక వింత అనుభూతే అయింది రీటాకు. రెండు, మూడు, నాలుగు– అలా మెల్లమెల్లగా పది అడుగులు నడిచి, వెనుదిరిగి చూసింది. తన పాద ముద్రలు తనవెనుకే వస్తున్నట్లు ఫీల్ అయింది. ఒకప్పుడు బురదలో కంటకంగా కన్పించిన అదే పాదాలు ఇప్పుడు స్నోలో కంటికింపుగా కన్పిస్తున్నాయి. అడుగులేస్తే అరిసెలు పంచుతారన్నంత మురిపెంగా చూసుకుంది తనపాదాల ముద్రల వంక.

స్కూలు ఉందో లేదో తెలియదు గాని, చాలామంది పిల్లలు స్నోలో ఆడుకుంటున్నారు. స్నో బంతులుగా చేసి ఒకళ్ళమీద ఒకళ్ళు విసురుకొంటున్నారు స్నోలో దొర్లుతూ. ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. కొంతమంది స్నో షవల్ చేస్తున్నారు.

రీటా మెల్లగా సున్నితంగా స్నో మీద చెయ్యివేసింది. మొదట మెత్తగా తగిలింది. రెండు చేతులు స్నోలోపెట్టి స్నో చెల్లాచెదరు చేసింది–పసిపిల్లలా నవ్వింది. బంతులు చేయడం ప్రారంభించింది. హుషారు ఎంతోకాలం నిలువలేదు. గ్లవుస్ లేని చేతులకు వేళ్ళదగ్గరనుండి చురుక్కు చురుక్కుమని పిన్స్‌తో పొడుస్తున్నట్లు నొప్పి ప్రారంభం అయింది. చేతులు దులుపుకొని జేబుల్లోపెట్టుకుని నడక ప్రారంభించింది.

ఎవరో ఇంటిముందు స్నోమేన్ ని తయారుచేసి ఉంచారు. నడుం దగ్గరనుండి స్నోలో కూరుకుపోయి ఉన్నాడు. నెత్తిమీద ఎర్రటిటోపి. కంటికి నల్లకళ్ళద్దాలు. చలికి ఎర్రబడ్డ ముక్కులా–ముక్కుకి, నోటికి కలిపి ఒక క్యారట్ ఉంచారు. మెడచుట్టూ పచ్చటి మఫ్లరు. వింతగా చూస్తూ ముందుకు నడుస్తూవుంది. అక్కడక్కడ గోడల పగుళ్ళదగ్గర కూడుకొని ఉన్న స్నో స్టిల్ ఫోటోగ్రఫీలాగా, ఉరుకుతున్న జలపాతాన్ని ఫోటోలో బంధించినట్లు చాలా అందంగా ఉంది. వింత అనుభూతులతో తన్మయంగా నడుస్తున్న రీటా జర్రున జారింది. అప్పుడు రెండు బలమైన చేతులు రీటాను పడకుండా పట్టుకుని ఆపాయి. గబుక్కున వెనక్కితిరిగి చూసింది. రాబర్టు. ఎప్పటినుండి తనవెనుకవున్నాడో! థాంక్యూ అంటూ "ఎంతసేపటినుండి నా వెనుక ఉన్నారు?" అంది.

"చాలా సేపటినుండి– నిన్ను నీవు మర్చిపోయి, నిశ్చలమైన మనసుతో, ప్రకృతిలో ప్రకృతికాంతలా ప్రకృతి ఆరాధనలో మునిగివున్న నిన్ను పలకరించి, భంగపరిచే ధైర్యం చేయలేక ముచ్చటగా నిన్నేచూస్తూ నీ వెనుకే వస్తున్నాను."

చురుక్కున చూసింది, రాబర్టు అన్న మాటలకు. రీటా చూపుతోనే తెలిసింది తను ఏదో తప్పుగా అన్నట్లు. వెంటనే "ఐ యామ్ సారీ రీటా నిన్ను నొప్పించే మాట ఏమయినా అనివుంటే." రీటా జవాబుకు ఎదురు చూడకుండానే "పారే నదిలో నీరు క్షణం క్షణం కదిలిపోతున్నట్లు, మనిషి మనసు కూడ చంచలంగా, నిరంతర భావప్రవాహంతో ప్రయాణిస్తుంది. ఒక్కోసారి టైమ్ గడవక క్షణమొక యుగంలా భ్రమచెందుతాం. మనసును ఆకట్టుకొనే, ఇష్టమైన పని, ఏదైనా సరే- పాట వినడం గాని, సినిమా చూడడం గాని, పుస్తకం చదవడం గాని, ప్రకృతి పరిశీలన గాని చేస్తూ మనం వాటిలో లీనమైనపుడు కాలం స్తంభిస్తుంది. ఎంతకూ విసుగురాదు. స్తంభించిన కాలానుభూతి ఎప్పుడూ అలా నిలిచిపోతే బాగుణ్ను అనిపిస్తుంది. అప్పుడు యుగాలు కూడా క్షణాల్లా అవుతాయి. అరే! అప్పుడే అయిపోయిందా అన్న భావన వస్తే–ఆ చేస్తున్నదో, చూస్తున్నదో మనసుకు నచ్చినట్లే. ఇంతకు మునుపు నిన్ను చూచినపుడు దేవుడిలో లీనం కావాలని కోరుకునే భక్తురాలిలా, భగవంతుణ్ణి చూడాలని తపస్సుచేసే యోగినిలా కన్పించావు. నీ తన్మయత్వాన్ని చూస్తున్న నాకు ఎంతో ముచ్చటవేసింది. ఆ మాటే నీతో అన్నాను. అది తప్పుగా అర్థం అయితే నన్ను క్షమించు" అన్నాడు మరోసారి.

ఉదయం శామ్ పనికి వెళ్తూ స్నోలో తిరగొద్దు. కాలుజారి పడ్డావో అదోప్రమాదం అన్న హెచ్చరికలో అధికారం ఉంటే, రాబర్టు గొంతులో ఆవేదన నిజాయితీ కన్పించాయి రీటాకు. ఇద్దరి మాటలు తలచుకోవడంతో నవ్వు వచ్చింది.

"అమ్మయ్య! నవ్వారు గదా!" అంటూ తన సహజధోరణిలోకి వచ్చేశాడు రాబర్టు. "నేచరు ఎంతో బాగుంది కదూ! ఇప్పుడు స్నో కథ చెప్పాలి. భూమి మీద మనుష్యులు చేసే ఛండాలం చూసి భూదేవికి 'ఐ సోర్' అయి, స్వామీ, మనుష్యులు స్నానాలు చేసి, మొఖాలు కడుక్కొన్నప్పుడు వేసుకొంటారే తెల్లని టాల్కమ్ పౌడరు–అలాంటిది నాకూ ప్రసాదించండి అని వేడుకొన్నదట. అందుకు దేవుడు 'ఆర్టిఫిషియల్ పౌడరు నీకు పడదు. నీకు కాసేపు అయినా ఐసోర్ తగ్గించడానికి స్నోరూపంలో వచ్చి అందమైన తెల్లదుప్పటి కప్పుతాను. తెలుపు స్వచ్ఛతకు సింబల్. లోకంలోని మనుష్యుల్లారా స్వచ్ఛంగా శుభ్రంగా ఉండండిరా అని గుర్తుచేయడానికి ఇలా స్నో రూపంలో దిగుతుంటాను.' అని భూదేవికి వరం ఇచ్చాడట. ఆ వరప్రసాదమే ఈ స్నో" అంటూ ముగించాడు.

రాబర్టు మాటల్నేవింటూ అతన్నే చూస్తోంది రీటా.

"టెంపరేచరు తగ్గుతున్నకొద్దీ ఈ స్నో ఐస్‌గా మారిపోతుంది. మళ్ళీ టెంపరేచరు పెరిగేకొద్దీ ఐస్‌గా మారిన స్నో కరగటం ప్రారంభిస్తుంది. కరగటం కూడా చూడటానికి బాగుంటుంది. ఎత్తునుండి పల్లానికి నీరు ప్రవహించినట్లు, ఇళ్ళ చూరులనుండి, చెట్లనుండి, కారుబంపర్లనుండి పెద్దపెద్ద కత్తుల్ని మొనలు భూమివైపు వ్రేలాడదీసినట్లుగా ఫార్మ్ అవుతాయి. ఈ 'క్రిస్టల్ ఫిజార్స్' అంటే ఇంగ్లీషులో 'ఐసికల్స్' చూడాల్సిందే–చూసి ఆనందించాల్సిందే. సూర్యకాంతిలో అవి మెరుస్తూ మరీ అందంగా ఉంటాయి. ఇంట్లోకి వెళ్తున్నప్పుడల్లా నోరుతెరిచి ఉన్న షార్కు చేపలోనికి వెళ్తున్నట్లు, మాంత్రికుడి గుహముందు ఉన్న రాకాసిపళ్ళతో ఉన్న ఎంట్రన్స్ లోకి వెళ్తున్నట్లు, కత్తులబోనులో కత్తుల్ని తప్పించుకొని వెళ్తున్నట్లుగానో గమ్మత్తుగావుంటుంది. భలేగా ఉంటుంది చూడటానికి" అన్నాడు రీటాను అనుకరిస్తూ.

అతని మాటల్ని వింటున్న రీటా–రాబర్టు 'భలే' అన్నతీరుకు కనీకన్పించనట్లు నవ్వింది.

కాసేపు స్నోలో తిరిగిన తరువాత "మనం ఇప్పుడు ప్రపంచంలో అన్ని మతాలవారూ చేసే మొదటి పూజ చెయ్యాలి" అన్నాడు.

ప్రశ్నార్థకంగా చూసింది. "ఇందుగలడందులేడను సందేహము వలదు అన్నట్లు దేవుడు అన్ని ప్రాణుల్లో జఠరాగ్ని రూపంలో ఉంటాడట. కాస్త నైవేద్యం పెట్టేస్తే సరిపోతుంది. పొట్టపూజ అన్ని పూజల్లోకి గొప్పపూజ. రా! కాఫీ తాగుదాం" అంటూ కాఫీబార్ వైపు దారితీశాడు.

రీటా మొహమాటపడింది. "అమెరికాలో మనుష్యులు ఏమితింటారో రుచి చూడాలని లేదా?" అని మొహమాట పెట్టేశాడు.

రెండు డేనిష్, రెండు కాపచీనో ఆర్డరు చేశాడు. రీటావైపు చూస్తూ "రుచికరంగా వంటలు చేసే నలుడు, భీముడు గురించి మనపూర్వులనుండి చెప్పగా వింటున్నదే. ఇప్పుడు మనం తాగబోయే కాఫీ, తినబోయే డేనిష్ నలుడి–భీముడి సంతితివాళ్ళో, శిష్యవర్గంవాళ్ళో చేసినవి అనుకోవాలి."

"యుగాలు తేడావుంటే వాళ్ళ సంతానం అని ఎలా అనగలుగుతున్నావు" అని రీటా అంది.

"ఏ కనెక్షన్ లేకపోతే మన పూర్వులంత బాగా వంటలు ఎలా చేయగలరని రిలేషన్ ఊహించి మొక్కల్ని అంటుగట్టే చందంబుగా ఈ సంబంధం అంటగట్టాను." అన్నాడు రాబర్టు.

అంతలో ఆర్డరు వచ్చింది. డేనిష్ తియ్యతియ్యగా, కాపచీనో కాఫీ ఎంతో రుచిగా అనిపించాయి రీటాకు.

కాఫీ సిప్‌చేస్తూ రాబర్టు "రాజైనా, రారాజైనా, దేవుడైనా, దయ్యమైనా రూపాయికి ఒక సలాంకొడితే, డాలరుకు 42 సలాములు కొట్టవల్సిందే. కొండమీద కోతి క్రిందికి దిగినట్లుగా ప్రపంచం నలుమూలలనుండి ఎర్లీ సెట్లర్స్ స్పెయిన్, బ్రిటిష్, ఫ్రెంచ్, డచ్ దగ్గరనుండి జర్మన్స్, ఇటాలియన్స్,చైనీస్, జపనీస్, ఇండియన్స్–ఇలా దాదాపు అన్ని దేశాలనుండి వ్యాపారనిమిత్తమో, చదువుల నిమిత్తమో వలస వస్తూనే ఉన్నారు. 'ఏ పెర్సన్ కెనాట్ లివ్ ఆన్ బ్రెడ్ ఎలోన్' అన్నట్లు మంది, మార్బలం కావాలసి వచ్చింది. ఫైన్ చీజెస్, వైన్స్, లిక్కర్స్–రకరకాల తినుబండారాలు దిగుమతి అయ్యాయి. అన్ని దేశాల రెస్టారెంట్స్ వచ్చినాయి. ఏదేశం తిండి తినాలంటే ఆ రెస్టారెంట్‌కు వెళ్ళి తినడమే. తిండి తరువాత మనిషికి కావాలసింది బట్ట అన్నారు. దాంతో అన్ని రకాల డిజైన్స్–డిజైనర్స్ బట్టలు వచ్చాయి. ఆర్మాని, యస్‌కాడా, కాల్విన్‌క్లైయిన్, గూచ్చి, లోరెన్–దేనికి అదే స్టైయిల్. దేనికి అదే గొప్ప. బట్టలతో పాటు నగలువుంటే బ్రహ్మాండం. దాంతో విక్టోరియన్ జ్యూవెల్రి, ఎనామిల్ జ్యూవెల్రి, ప్లాటినమ్ జ్యూవెల్రి–ఇలా ఎన్నోరకాల జ్యూవెల్రి. ఏనియల్ అండ్ బగ్ పిన్స్, కేమియాస్, ఏన్‌టిక్ పిన్స్, డైమండ్ బ్రేస్‌లెట్స్, స్టెర్లింగ్ సిల్వర్–ఇలా ఎన్నోరకాల వస్తువులు. మగవాడికి చేతికివాచీ, ఒక ఉంగరంతో పాటు మెళ్ళో గొలుసు, చేతికి బ్రేస్‌లెట్స్ వచ్చాయి. సింగారించుకొని ఇంట్లో కూర్చుంటే మనసంతోషం మనతోనే ఉండిపోతుంది. అందుకని పార్టీలు ఉండాల్సి వచ్చింది. పార్టీలకు వెళ్ళాలంటే దూరాభారం. కార్లు ఉండాలి. దాంతో జపనీస్ కార్లు, జర్మన్ కార్లు, ఇంగ్లీషు కార్లు, అమెరికన్ కార్లు–ఇంకా ఎన్నో దేశాల కార్లు దిగాయి.

రోటి, కపడా తరువాత మకాన్ అన్నారు. రకరకాల ఇళ్ళు–కలోనియల్ హోమ్స్, కాంపాక్టు హోమ్స్, కంటెంపొరరీ హోమ్స్, రాంచ్ హోమ్స్, వెకేషన్ హోమ్స్, ఇలా రకరకాల ఇళ్ళు కడుతూనే ఉన్నారు. మనుషులు కొంటూనే ఉన్నారు. 'మీరైతే అమెరికా వెళ్ళారు. మావంతు ఎప్పుడు?' అని దేవుళ్ళుకూడా ఒకరితరువాత ఒకరు మైగ్రేటు అవుతూనే ఉన్నారు."

"జగన్నాథుడి రథయాత్ర సాలూరులో జరిగినట్లు ఇక్కడ జరుగుతుందా?" అని రాబర్టుని అడిగింది మధ్యలో అతన్ని ఆపి.

"ఆ, జగన్నాథుడూ వస్తాడు, రథచక్రాలూ వస్తాయి. గంగానమ్మ, బంగారమ్మ, మరిడి మారెమ్మ, శంబర పోలమ్మ–ఇంకా ఎందరో రావాల్సివుంది. వస్తారు కూడా. అన్ని కంట్రీస్, వారి కల్చరు, కస్టమ్స్‌ల కలగలుపే ఈ అమెరికా. మనిషికో రుచి, జిహ్వాకో చాపల్యం అన్నట్లు, అన్నిరకాల రుచులకు అభిరుచులకు అమెరికా ఒక స్వర్గం. స్వర్గాన్ని స్వంతం చేసుకొనేదానికి మనిషి ప్రయత్నించాలి. క్రొత్తకోసం అన్వేషించాలి వాస్కోడిగామా ఇండియాకు దారి కనుక్కొన్నట్లు, కొలంబస్ అమెరికాను కనుక్కొన్నట్లు. అనుభవించాలి. జీవించాలి. జీవితమే అనుభవం. అనుభవమే జీవితం. అనుభవానికి మించిన ఆనందం మరోటి ఉండదు."

కాఫీ ముగించుకొని ఇంటిముఖం పట్టారు ఇద్దరూ. బిల్డింగ్‌ముందు గుడ్‌బై చెప్పి వెళ్ళిపోయాడు రాబర్టు.

రాబర్టు చెప్పిన మాటల్ని తలచుకొంటుంది రీటా ప్రతిసారీ అతను కన్పించినప్పుడల్లా. ఏదో ఒక సంగతి చెప్పకుండా మాత్రం వెళ్ళడు. టైమ్ సరదాగా గడిచిపోతుంది రాబర్టు దగ్గర అని అనుకోకుండా ఉండలేకపోయింది.

.....సశేషం.

# ధర్మం – అధర్మం (3)

(గతసంచిక తరువాయి)

– బేతనపల్లి బోస్, Fairlawn, NJ.

ఝాము నిద్దుర తరువాత మెలుకువ వస్తుంది రీటాకు. బిల్డింగ్‌లో ఎక్కడో దగ్గరనుండి రకరకాల శబ్దాలు వస్తూనే ఉంటాయి. భయంతో చెవులు రిక్కించుకొని వింటూనే చుట్టూ చూసి మరీ పడుకుంటుంది. ఎప్పటిలా మెలకువ వచ్చిన రీటాకు కిటికీ కార్నర్స్ నుండి కర్టెను ప్రక్కలనుండి సన్నగా ఎంతో కాంతివంతంగా కన్పించే లైటుచూసి తెలియని భయంతో అలాగే వుండిపోయింది కొంత సేపు. తరువాత మెల్లగా కర్టెను ప్రక్కకు తొలగించి బయటికి చూసింది.

అంతటి అపూర్వదృశ్యం ఎప్పుడూ చూడనట్లు ఆశ్చర్యంగా ఆకాశంవంక, భూమివంక పరిసరాలను మార్చిమార్చి చూస్తూవుండిపోయింది అచేతనంగా. వెండికొండ క్రిందికి దిగినట్లు–వేయి చందమామలు ఒక్కసారిగా ఉదయించినట్లు, నేలనుండి నింగి వరకూ వెన్నెల పరచుకొన్నట్లు తెల్లగా మెరుస్తూంది ప్రకృతి. స్నో ఝల్లుఝల్లుగా కురుస్తూఉంది. ఎటుచూసినా ఎక్కడచూసినా స్నో. ఇంటి కప్పులమీద, చెట్లమీద, కొమ్మలమీద, పార్కుచేసిన కార్లమీద, రోడ్లమీద శిల్పం చెక్కినట్లుగా అందమైన గోపురాల ఆకారాలల్లో పేరుకొనివుంది. గాలి లేకుండా నిశ్చలంగా స్నో పడుతూనేవుంది.

సినిమాల్లో స్నో చూసింది కాని ప్రత్యక్షంగా చూడడం ఇదే మొదటిసారి రీటాకు. భలేగావుంది అనుకుంటూ ఆ రమణీయ దృశ్యాన్ని చూస్తూవుండిపోయింది.

"చాలా సేపటినుండి చూస్తూనే ఉన్నావుగా, ఇక పడుకో. ఎప్పటికప్పుడు స్నో పడుతూనేవుంటుందిలే" అన్న శామ్ మాటలకు ఉలిక్కిపడ్డ రీటా తనను కాదన్నట్లు ప్రకృతి అందాన్ని ఆస్వాదించడంలో లీనమైపోయింది తన్మయంగా. రీటాకు కాలం స్థంభించింది.

ఉదయం శామ్ పనికి వెళ్ళేముందు "బయటకు వెళ్ళి స్నోలో తిరగొద్దు. కోల్డ్ చేస్తే ఒక పట్టాన తగ్గదు. జారిపడ్డావో అదో ప్రమాదం. ఈ రోజు నాకు ఫోన్ చెయ్యక్కర్లేదులే " అని వెళ్ళిపోయాడు.

అలవాటు ప్రకారం అద్దాల గోడ మీదనున్న కర్టెను తొలగించింది. బయటకు చూస్తున్నకొద్దీ స్నోలో నడవాలని, ఆడుకోవాలని కోర్కె ఎక్కువైపోయింది రీటాలో.

శామ్ అన్న మాటలుగాని చెప్పిన జాగ్రత్త గాని గుర్తులేవు. కాఫీ అయినా తాగకుండా గబగబా డ్రెస్ చేసుకొని బయటపడింది. బిల్డింగ్ బయటికి వచ్చి పరిసరాలను తేరిపార చూసింది. 6-7 అంగుళాల స్నో పడివుంది. పిండారబెట్టినట్లుగా, తెల్లమబ్బుల్ని క్రిందికి దింపినట్లుగా ఉంది. స్నో మీద సూర్యకిరణాలు పడి కళ్ళు మిరుమిట్లుగొల్పుతున్నాయి. ఎక్కడా నేల కనబడలేదు.

ఎత్తుగావున్న స్నోలో మొదటి అడుగువేసింది. మెత్తగా కాలు స్నోలో దిగినప్పుడు ఒక వింత అనుభూతే అయింది రీటాకు. రెండు, మూడు, నాలుగు–అలా మెల్లమెల్లగా పది అడుగులు నడిచి, వెనుదిరిగి చూసింది. తన పాద ముద్రలు తనవెనుకే వస్తున్నట్లు ఫీల్ అయింది. ఒకప్పుడు బురదలో కంటకంగా కన్పించిన అదే పాదాలు ఇప్పుడు స్నోలో కంటికింపుగా కన్పిస్తున్నాయి. అడుగులేస్తే అరిసెలు పంచుతారన్నంత మురిపెంగా చూసుకుంది తనపాదాల ముద్రల వంక.

స్కూలు ఉందో లేదో తెలియదు గాని, చాలామంది పిల్లలు స్నోలో ఆడుకుంటున్నారు. స్నో బంతులుగా చేసి ఒకళ్ళమీద ఒకళ్ళు విసురుకొంటున్నారు స్నోలో దొర్లుతూ. ఆనందంతో కేరింతలు కొడుతున్నారు. కొంతమంది స్నో షవల్ చేస్తున్నారు.

రీటా మెల్లగా సున్నితంగా స్నో మీద చెయ్యివేసింది. మొదట మెత్తగా తగిలింది. రెండు చేతులు స్నోలోపెట్టి స్నో చెల్లాచెదరు చేసింది–పసిపిల్లలా నవ్వింది. బంతులు చేయడం ప్రారంభించింది. హుషారు ఎంతోకాలం నిలువలేదు. గ్లవుస్ లేని చేతులకు వేళ్ళదగ్గరనుండి చురుక్కు చురుక్కుమని పిన్స్‌తో పొడుస్తున్నట్లు నొప్పి ప్రారంభం అయింది. చేతులు దులుపుకొని జేబుల్లోపెట్టుకుని నడక ప్రారంభించింది.

ఎవరో ఇంటిముందు స్నోమేన్ ని తయారుచేసి ఉంచారు. నడుం దగ్గరనుండి స్నోలో కూరుకుపోయి ఉన్నాడు. నెత్తిమీద ఎర్రటిటోపి. కంటికి నల్లకళ్ళద్దాలు. చలికి ఎర్రబడ్డ ముక్కులా–ముక్కుకి, నోటికి కలిపి ఒక క్యారట్ ఉంచారు. మెడచుట్టూ పచ్చటి మఫ్లరు. వింతగా చూస్తూ ముందుకు నడుస్తూవుంది. అక్కడక్కడ గోడల పగుళ్ళదగ్గర కూడుకొని ఉన్న స్నో స్టిల్ ఫోటోగ్రఫీలాగా, ఉరుకుతున్న జలపాతాన్ని ఫోటోలో బంధించినట్లు చాలా అందంగా ఉంది. వింత అనుభూతులతో తన్మయంగా నడుస్తున్న రీటా జర్రున జారింది. అప్పుడు రెండు బలమైన చేతులు రీటాను పడకుండా పట్టుకుని ఆపాయి. గబుక్కున వెనక్కితిరిగి చూసింది. రాబర్టు. ఎప్పటినుండి తనవెనుకవున్నాడో! థాంక్యూ అంటూ "ఎంతసేపటినుండి నా వెనుక ఉన్నారు?" అంది.

"చాలా సేపటినుండి– నిన్ను నీవు మర్చిపోయి, నిశ్చలమైన మనసుతో, ప్రకృతిలో ప్రకృతికాంతలా ప్రకృతి ఆరాధనలో మునిగివున్న నిన్ను పలకరించి, భంగపరిచే ధైర్యం చేయలేక ముచ్చటగా నిన్నేచూస్తూ నీ వెనుకే వస్తున్నాను."

చురుక్కున చూసింది, రాబర్టు అన్న మాటలకు. రీటా చూపుతోనే తెలిసింది తను ఏదో తప్పుగా అన్నట్లు. వెంటనే "ఐ యామ్ సారీ రీటా నిన్ను నొప్పించే మాట ఏమయినా అనివుంటే." రీటా జవాబుకు ఎదురు చూడకుండానే "పారే నదిలో నీరు క్షణం క్షణం కదిలిపోతున్నట్లు, మనిషి మనసు కూడ చంచలంగా, నిరంతర భావప్రవాహంతో ప్రయాణిస్తుంది. ఒక్కోసారి టైమ్ గడవక క్షణమొక యుగంలా భ్రమచెందుతాం. మనసును ఆకట్టుకొనే, ఇష్టమైన పని, ఏదైనా సరే–పాట వినడం గాని, సినిమా చూడడం గాని, పుస్తకం చదవడం గాని, ప్రకృతి పరిశీలన గాని చేస్తూ మనం వాటిలో లీనమైనపుడు కాలం స్తంభిస్తుంది. ఎంతకూ విసుగురాదు. స్తంభించిన కాలానుభూతి ఎప్పుడూ అలా నిలిచిపోతే బాగుణ్ణు అనిపిస్తుంది. అప్పుడు యుగాలు కూడా క్షణాల్లా అవుతాయి. అరే! అప్పుడే అయిపోయిందా అన్న భావన వస్తే–ఆ చేస్తున్నదో, చూస్తున్నదో మనసుకు నచ్చినట్లే. ఇంతకు మునుపు నిన్ను చూచినపుడు దేవుడిలో లీనం కావాలని కోరుకునే భక్తురాలిలా, భగవంతుణ్ణి చూడాలని తపస్సుచేసే యోగినిలా కన్పించావు. నీ తన్మయత్వాన్ని చూస్తున్న నాకు ఎంతో ముచ్చటవేసింది. ఆ మాటే నీతో అన్నాను. అది తప్పుగా అర్థం అయితే నన్ను క్షమించు" అన్నాడు మరోసారి.

ఉదయం శామ్ పనికి వెళ్తూ స్నోలో తిరగొద్దు. కాలుజారి పడ్డావో అదోప్రమాదం అన్న హెచ్చరికలో అధికారం ఉంటే, రాబర్టు గొంతులో ఆవేదన నిజాయితీ కన్పించాయి రీటాకు. ఇద్దరి మాటలు తలచుకోవడంతో నవ్వు వచ్చింది.

"అమ్మయ్య! నవ్వారు గదా!" అంటూ తన సహజధోరణిలోకి వచ్చేశాడు రాబర్టు. "నేచరు ఎంతో బాగుంది కదూ! ఇప్పుడు స్నో కథ చెప్పాలి. భూమి మీద మనుష్యులు చేసే ఛండాలం చూసి భూదేవికి 'ఐ సోర్' అయి, స్వామీ, మనుష్యులు స్నానాలు చేసి, మొఖాలు కడుక్కొన్నప్పుడు వేసుకొంటారే తెల్లని టాల్కమ్ పౌడరు-అలాంటిది నాకూ ప్రసాదించండి అని వేడుకొన్నదట. అందుకు దేవుడు 'ఆర్టిఫిషియల్ పౌడరు నీకు పడదు. నీకు కాసేపు అయినా ఐసోర్ తగ్గించడానికి స్నోరూపంలో వచ్చి అందమైన తెల్లదుప్పటి కప్పుతాను. తెలుపు స్వచ్ఛతకు సింబల్. లోకంలోని మనుష్యుల్లారా స్వచ్ఛంగా శుభ్రంగా ఉండండిరా అని గుర్తుచేయడానికి ఇలా స్నో రూపంలో దిగుతుంటాను.' అని భూదేవికి వరం ఇచ్చాడట. ఆ వరప్రసాదమే ఈ స్నో" అంటూ ముగించాడు.

రాబర్టు మాటల్నేవింటూ అతన్నే చూస్తోంది రీటా.

"టెంపరేచరు తగ్గుతున్నకొద్దీ ఈ స్నో ఐస్‌గా మారిపోతుంది. మళ్ళీ టెంపరేచరు పెరిగేకొద్దీ ఐస్‌గా మారిన స్నో కరగటం ప్రారంభిస్తుంది. కరగటం కూడా చూడటానికి బాగుంటుంది. ఎత్తునుండి పల్లానికి నీరు ప్రవహించినట్లు, ఇళ్ళ చూరులనుండి, చెట్లనుండి, కారుబంపర్లనుండి పెద్దపెద్ద కత్తుల్లి మొనలు భూమివైపు వ్రేలాడదీసినట్లుగా ఫార్మ్ అవుతాయి. ఈ 'క్రిస్టల్ ఫిజర్స్' అంటే ఇంగ్లీషులో 'ఐసికల్స్' చూడాల్సిందే-చూసి ఆనందించాల్సిందే. సూర్యకాంతిలో అవి మెరుస్తూ మరీ అందంగా ఉంటాయి. ఇంట్లోకి వెళ్తున్నప్పుడల్లా నోరుతెరిచి ఉన్న షార్కు చేపలోనికి వెళ్తున్నట్లు, మాంత్రికుడి గుహముందు ఉన్న రాకాసిపళ్ళతో ఉన్న ఎంట్రన్స్ లోకి వెళ్తున్నట్లు, కత్తులబోనులో కత్తుల్ని తప్పించుకొని వెళ్తున్నట్లుగానో గమ్మత్తుగావుంటుంది. భలేగా ఉంటుంది చూడటానికి" అన్నాడు రీటాను అనుకరిస్తూ.

అతని మాటల్ని వింటున్న రీటా-రాబర్టు 'భలే' అన్నతీరుకు కనీకన్పించనట్లు నవ్వింది.

కాసేపు స్నోలో తిరిగిన తరువాత "మనం ఇప్పుడు ప్రపంచంలో అన్ని మతాలవారూ చేసే మొదటి పూజ చెయ్యాలి" అన్నాడు.

ప్రశ్నార్థకంగా చూసింది. "ఇందుగలడందులేడను సందేహము వలదు అన్నట్లు దేవుడు అన్ని ప్రాణుల్లో జఠరాగ్ని రూపంలో ఉంటాడట. కాస్త నైవేద్యం పెట్టేస్తే సరిపోతుంది. పొట్టపూజ అన్ని పూజల్లోకి గొప్పపూజ. రా! కాఫీ తాగుదాం" అంటూ కాఫీబార్ వైపు దారితీశాడు.

రీటా మొహమాటపడింది. "అమెరికాలో మనుష్యులు ఏమితింటారో రుచి చూడాలని లేదా?" అని మొహమాట పెట్టేశాడు.

రెండు డేనిష్, రెండు కాపచీనో ఆర్డరు చేశాడు. రీటావైపు చూస్తూ "రుచికరంగా వంటలు చేసే నలుడు, భీముడు గురించి మనపూర్వులనుండి చెప్పగా వింటున్నదే. ఇప్పుడు మనం తాగబోయే కాఫీ, తినబోయే డేనిష్ నలుడి-భీముడి సంతితివాళ్ళో, శిష్యవర్గంవాళ్ళో చేసినవి అనుకోవాలి."

"యుగాలు తేడావుంటే వాళ్ళ సంతానం అని ఎలా అనగలుగుతున్నావు" అని రీటా అంది.

"ఏ కనెక్షన్ లేకపోతే మన పూర్వులంత బాగా వంటలు ఎలా చేయగలరని రిలేషన్ ఊహించి మొక్కల్ని అంటుగట్టే చందంబుగా ఈ సంబంధం అంటగట్టాను." అన్నాడు రాబర్టు.

అంతలో ఆర్డరు వచ్చింది. డేనిష్ తియ్యతియ్యగా, కాపచీనో కాఫీ ఎంతో రుచిగా అనిపించాయి రీటాకు.

కాఫీ సిప్‌చేస్తూ రాబర్టు "రాజైనా, రారాజైనా, దేవుడైనా, దయ్యమైనా రూపాయికి ఒక సలాంకొడితే, డాలరుకు 42 సలాములు కొట్టవల్సిందే. కొండమీద కోతి క్రిందికి దిగినట్లుగా ప్రపంచం నలుమూలలనుండి ఎర్లీ సెటిలర్స్ స్పెయిన్, బ్రిటిష్, ఫ్రెంచ్, డచ్ దగ్గరనుండి జర్మన్స్, ఇటాలియన్స్,చైనీస్, జపనీస్, ఇండియన్స్-ఇలా దాదాపు అన్ని దేశాలనుండి వ్యాపారనిమిత్తమో, చదువుల నిమిత్తమో వలస వస్తూనే ఉన్నారు. 'ఏ పెర్సన్ కెనాట్ లివ్ ఆన్ బ్రెడ్ ఎలోన్' అన్నట్లు మంది, మార్బలం కావాలసి వచ్చింది. ఫైన్ చీజెస్, వైన్స్, లిక్కర్స్-రకరకాల తినుబండారాలు దిగుమతి అయ్యాయి. అన్ని దేశాల రెస్టారెంట్స్ వచ్చినాయి. ఏదేశం తిండి తినాలంటే ఆ రెస్టారెంట్‌కు వెళ్ళి తినడమే. తిండి తరువాత మనిషికి కావాలసింది బట్ట అన్నారు. దాంతో అన్ని రకాల డిజైన్స్-డిజైనర్స్ బట్టలు వచ్చాయి. ఆర్మాని, యస్‌కాడా, కాల్విన్‌క్లైయిన్, గూచ్చి, లోరెన్-దేనికి అదే స్టైయిల్. దేనికి అదే గొప్ప. బట్టలతో పాటు నగలువుంటే బ్రహ్మాండం. దాంతో విక్టోరియన్ జ్యూవెల్రి, ఎనామిల్ జ్యూవెల్రి, ప్లాటినమ్ జ్యూవెల్రి-ఇలా ఎన్నోరకాల జ్యూవెల్రి. ఏనియల్ అండ్ బగ్ పిన్స్, కేమియాస్, ఏన్‌టిక్ పిన్స్, డైమండ్ బ్రేస్‌లెట్స్, స్టెర్‌లింగ్ సిల్వర్-ఇలా ఎన్నోరకాల వస్తువులు. మగవాడికి చేతికివాచీ, ఒక ఉంగరంతో పాటు మెళ్ళో గొలుసు, చేతికి బ్రేస్‌లెట్స్ వచ్చాయి. సింగారించుకొని ఇంట్లో కూర్చుంటే మనసంతోషం మనతోనే ఉండిపోతుంది. అందుకని పార్టీలు ఉండాల్సి వచ్చింది. పార్టీలకు వెళ్ళాలంటే దూరాభారం. కార్లు ఉండాలి. దాంతో జపనీస్ కార్లు, జర్మన్ కార్లు, ఇంగ్లీషు కార్లు, అమెరికన్ కార్లు-ఇంకా ఎన్నో దేశాల కార్లు దిగాయి.

రోటి, కపడా తరువాత మకాన్ అన్నారు. రకరకాల ఇళ్ళు-కలోనియల్ హోమ్స్, కాంపాక్టు హోమ్స్, కంటెంపొరరీ హోమ్స్, రాంచ్ హోమ్స్, వెకేషన్ హోమ్స్, ఇలా రకరకాల ఇళ్ళు కడుతూనే ఉన్నారు. మనుషులు కొంటూనే ఉన్నారు. 'మీరైతే అమెరికా వెళ్ళారు. మావంతు ఎప్పుడు?' అని దేవుళ్ళుకూడా ఒకరితరువాత ఒకరు మైగ్రేటు అవుతూనే ఉన్నారు."

"జగన్నాథుడి రథయాత్ర సాలూరులో జరిగినట్లు ఇక్కడ జరుగుతుందా?" అని రాబర్టుని అడిగింది మధ్యలో అతన్ని ఆపి.

"ఆ, జగన్నాథుడూ వస్తాడు, రథచక్రాలూ వస్తాయి. గంగానమ్మ, బంగారమ్మ, మరిడి మారెమ్మ, శంబర పోలమ్మ-ఇంకా ఎందరో రావాల్సివుంది. వస్తారు కూడా. అన్ని కంట్రీస్, వారి కల్చరు, కష్టమ్స్‌ల కలగలుపే ఈ అమెరికా. మనిషికో రుచి, జిహ్వకో చాపల్యం అన్నట్లు, అన్నిరకాల రుచులకు అభిరుచులకు అమెరికా ఒక స్వర్గం. స్వర్గాన్ని స్వంతం చేసుకొనేదానికి మనిషి ప్రయత్నించాలి. క్రొత్తకోసం అన్వేషించాలి వాస్కోడిగామా ఇండియాకు దారి కనుక్కొన్నట్లు, కొలంబస్ అమెరికాను కనుక్కొన్నట్లు. అనుభవించాలి. జీవించాలి. జీవితమే అనుభవం. అనుభవమే జీవితం. అనుభవానికి మించిన ఆనందం మరోటి ఉండదు."

కాఫీ ముగించుకొని ఇంటిముఖం పట్టారు ఇద్దరూ. బిల్డింగ్‌ముందు గుడ్‌బై చెప్పి వెళ్ళిపోయాడు రాబర్టు.

రాబర్టు చెప్పిన మాటల్ని తలచుకొంటుంది రీటా ప్రతిసారీ అతను కన్పించినప్పుడల్లా. ఏదో ఒక సంగతి చెప్పకుండా మాత్రం వెళ్ళడు. టైమ్ సరదాగా గడిచిపోతుంది రాబర్టు దగ్గర అని అనుకోకుండా ఉండలేకపోయింది.

.....సశేషం.